క్లుప్తంగా

ఆర్థికసాయం అందజేత



నగదు అందజేస్తున్న నాయకులు

మునుగోడు: మండలంలోని చీకటిమామిడి గ్రామానికి చెందిన సత్తు రాములు శనివారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నారబోయిన రవిముదిరాజ్... సత్తు రాములు అంత్యక్రియల నిమిత్తం రూ. 20వేల ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నియోజక వర్గ అధ్యక్షుడు జేటి గణేశ్, మండల అధ్యక్షుడు సూర శంకర్, పండుగ అశోక్, భయ్యా శంకర్, సూర ఆంజనేయులు, సత్తు చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

మెరిట్ స్కాలర్ షిప్‌కు విద్యార్థినుల ఎంపిక

నకిరేకల్: నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్ షిప్(ఎన్ఎంఎంఎస్) కు నకిరేకల్ మండలం చందుపట్ల జెడ్పీ హైస్కూల్‌లో చదువుతున్న ఇద్దరు విద్యార్థులు వద్దెల వెన్నెల, పిల్ల శిరీషా ఎంపికయ్యారని ఆ పాఠశాల హెచ్ఎం సీహెచ్ నర్సింహ శనివారం తెలిపారు. వీరికి తొమ్మిదో తరగతి నుంచి ఇంటర్ వరకు సంవత్సరానికి రూ.12 వేల చొప్పున స్కాలర్‌షిప్ అందుతుందని పేర్కొన్నారు. స్కాలర్ షిప్‌కు ఎంపికైన విద్యార్థినులను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అభినందించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మధు, మాజీ ఎంపీటీసీ ఇమడపాక లక్ష్మీ వెంకన్న, ఉపాధ్యాయులు పి.పద్మ, వేణుగోపాల్ పాల్గొన్నారు.

పీఆర్‌సీ ప్రకటించాలి

నల్లగొండ టౌన్: ప్రభుత్వం వెంటనే పీఆర్‌సీ ప్రకటించాలని బీసీ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు నకరేకంటి కాశయ్య గౌడ్ కోరారు. శనివారం నల్లగొండలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రిటైర్డ్ అయిన ఉద్యోగులకు వెంటనే పెన్షన్ డబ్బులు వచ్చేలా ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో కేశబోయిన శంకర్, నేలపట్ల సత్యనారాయణ, నాగులపల్లి శ్యాంసుందర్, బండారు గోవర్ధన్, ఐతగోని రాజా గౌడ్, ఎరుకల శంకర్ గౌడ్, సైదులు పాల్గొన్నారు.

చేకూరి గణేశ్‌కు దళితరత్న అవార్డు



అవార్డు అందజేస్తున్న ఇటుక రాజు

చిట్యాల: మండలంలోని పెద్దకాపర్తి గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు చేకూరి గణేశ్ దళితరత్న అవార్డుకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా అంబేడ్కర్, జగ్జీవన్‌రామ్ జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ ఇటుక రాజు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జిల్లా వెంకటేష్ ఆయనను సత్కరించి అవార్డు అందజేశారు.

త్యాగాలకు ప్రతీక బక్రీద్



నల్లగొండ పట్టణంలో ఈద్గా వద్ద ప్రార్థనలో పాల్గొన్న ముస్లింలు



నకిరేకల్ : బక్రీద్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం



శుభాకాంక్షలు తెలుపుతున్న మంత్రి కోమటిరెడ్డి

రామగిరి(నల్లగొండ): త్యాగాలకు ప్రతీక బక్రీద్ అని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా శనివారం నల్లగొండ పట్టణంలోని మునుగోడు రోడ్డులో ఉన్న ఈద్గా వద్ద ముస్లింలు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో మంత్రి పాల్గొన్నారు. అనంతరం ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం మైనారిటీ ప్రజల సంక్షేమానికి మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తోందన్నారు. వైఎస్ రాజశేఖర రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్ కల్పించామన్నారు. నల్లగొండ పట్టణంలో రూ.34 కోట్లతో స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాన్ని నిర్మిస్తున్నామని, త్వరలోనే ముఖ్యమంత్రి చేతులమీదుగా దీనిని ప్రారంభిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఆర్‌డీఓ అశోక్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, మున్సిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, ముస్లిం మత పెద్ద హఫీసుద్దీన్ పాల్గొన్నారు.

నకిరేకల్‌లో..

నకిరేకల్ : బక్రీద్ వేడుకలను శనివారం నకిరేకల్ పట్టణంలో ఘనంగా జరుపుకున్నారు. స్థానిక ఈద్గా వద్ద ముస్లింలు ప్రార్థనలు నిర్వహించారు. ఎమ్మెల్యే వేముల వీరేశం, మున్సిపల్ చైర్‌పర్సన్ చౌగోని రజితాశ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ నాయకుడు దైద రవీందర్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు గాజుల సుకన్య వేర్వేరుగా హాజరై ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల్లో నాయకులు పన్నాల రాఘవరెడ్డి, లింగాల వెంకన్న, కొండ వెంకన్న, ఎండీ అమ్జద్ షరీఫ్, అబ్బాస్, రాచకొండ సునీల్, యాసారపు వెంకన్న, యూసఫ్, జానీ, పయాజ్, సలీం, మహేష్ పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : బక్రీద్ పండుగ సందర్భంగా శనివారం నార్కట్‌పల్లి మండలంలోని ఈద్గా వద్ద ముస్లింలు ప్రార్థనలు చేశారు. ఈద్గా వద్దకు వివిధ పార్టీల నాయకులు చేరుకుని ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు దూదిమెట్ల సత్తయ్య, ఐతరాజు యాదయ్య, జేరిపోతుల భరత్, చింతపల్లి బయన్న, సట్టు సత్తయ్య, పుల్లెంల అచ్చాలు, సమద్, సర్వర్ అలీ, మదీన్, రఫీ, జానీ తదితరులు పాల్గొన్నారు.

కట్టంగూర్‌లో..

కట్టంగూర్ : బక్రీద్ పండుగను కట్టంగూర్ మండలంలోని ముస్లింలు శనివారం ఘనంగా జరుపుకున్నారు. కట్టంగూర్, అయిటిపాముల, బొల్లేపల్లి, పామనగుండ్ల, పరడ, ఈదులూరు, నారెగూడెంతోపాటు పలు గ్రామాల్లో ఉన్న మసీదులు, దర్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. వేడుకల్లో వినాయత్ అలీ, జాఫర్, జానీపాష, ఆజంఖాన్, ఇస్మాన్‌ఖాన్, జాఫర్, జానీ, అక్రమ్, అంజత్, రవూఫ్, రఫీ, రహీం, వలీ, షరీఫ్, అక్బర్, ముస్తాక్ పాల్గొన్నారు.

మునుగోడు: మండలవ్యాప్తంగా ముస్లింలు శనివారం బక్రీద్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. మునుగోడు మండల కేంద్రంలోని చౌటుప్పల్ రోడ్డులో గల ఈద్గ వద్ద ముస్లింలు ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో హైమద్, సాజీద్, వాజీద్, యూనుస్, అన్వర్, రఫీక్ తదితరులు పాల్గొన్నారు.

కేతేపల్లిలో..

కేతేపల్లి: మండలంలోని వివిధ గ్రామాల్లో ముస్లింలు శనివారం బక్రీద్ వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. కాంగ్రెస్ నేత దైద రవీందర్ కొర్లపహాడ్ గ్రామంలో ప్రార్థనల్లో పాల్గొని ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల్లో ఎండీ.యూసుఫ్‌జానీ, ఎస్‌కే.లతీఫ్, మౌలానా అజిముద్దీన్, షేక్ ఇబ్రహీం, నాజంఅలీ, ఎండీ.యూసుఫ్, హఫీజ్, జావిద్, కలీం, నయీం, ఉమర్ ఫరూక్, అజార్ తదితరులు పాల్గొన్నారు.

చండూరులో..

చండూరు: మండలవ్యాప్తంగా బక్రీద్ వేడుకలను శనివారం ముస్లింలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈద్గాల వద్ద ముస్లింలకు వివిధ పార్టీల నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. వేడుకల్లో కోడి గిరి, కోడి శ్రీనివాసులు, ఖమ్రుద్దీన్, షరీఫ్, సజ్జుపాషా, ఎజాస్, జావేద్, నిరంజన్, సాధక్, ఖలీల్ ముజ్జు, జిన్నా, లతీఫ్, రహీం, హైమద్, జమీల్, వహీద్, అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

కనగల్: మండలంలోని ఇస్లాంనగర్, ఎస్ లింగోటం, కనగల్, చెట్ల చెన్నారం గ్రామాల్లో ఉన్న మసీదులు, ఈద్గాల్లో శనివారం బక్రీద్ సందర్భంగా ముస్లింలు ప్రార్థనలు చేశారు. వేడుకల్లో ఎస్ కే కరీం పాష, ఎండీ జియావుద్దీన్, ఎండీ సోయాబ్, మజీద్ ఇమామ్, ఎండీ జునేద్, ఎండీ హఫీజొద్దీన్, ఎండీ మహమ్మద్ అలీ,ఎండీ అజీజ్,ఇబ్రహీం, జానీ, ఎస్‌కే బాబా, హాజీ, రఫీ, సత్తార్, జహంగీర్, జానీబాబా, అస్లాంమొద్దీన్, ఎండీ అక్రమ్, లతీఫ్, బడేసాబ్, జానీ మునీర్, ఖలీమ్ పాల్గొన్నారు.

మర్రిగూడ: మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో బక్రీద్ వేడుకలను ముస్లింలు శనివారం ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో జబ్బార్, రజాక్, వాహిద్, రంజాన్, సలీం, జమీల్, ముస్తఫాతోపాటు మత పెద్దలు పాల్గొన్నారు.



బక్రీద్ విందులో పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



కేతేపల్లి : బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుతున్న దైద రవీందర్



ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎస్పీ శరత్‌చంద్ర పవార్



చండూరు : శుభాకాంక్షలు చెబుతున్న పోలీసులు



కట్టంగూర్: శుభాకాంక్షలు తెలుపుకుంటున్న ముస్లింలు



కనగల్ : ఈద్గాలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



మర్రిగూడ : ఈద్గా వద్ద ముస్లింలు

యోగాపై ఇంటింటి ప్రచారం



శివనేనిగూడెంలో యోగాపై ప్రచార ర్యాలీ

చిట్యాల: అంతర్జాతీయ యోగా మాసోత్సవాల్లో భాగంగా చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని శివనేనిగూడెం, ముత్యాలమ్మగూడెం, శివాజీనగర్, పెద్దబావిగూడెంలలో శనివారం హోమియో డిస్పెన్సరీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో హోమియో మెడికల్ ఆఫీసర్ తయ్యభ కౌసర్, ఫార్మాసిస్ట్ సరిత, యోగా ఇన్‌స్ట్రక్టర్స్ కె.భజరంగ్‌ప్రసాద్, వైష్ణవి, ఆశా వర్కర్‌లు జయమ్మ, సైదమ్మ, శైలజ, గీత, రజిత, కవిత పాల్గొన్నారు.

కిషన్‌రెడ్డికి వినతి



వినతి పత్రం అందజేస్తున్న మహేష్‌గౌడ్

నాంపల్లి : ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు జరిగాయని బీజేవైఎం రాష్ట్ర నాయకుడు పానగంటి మహేష్‌గౌడ్ శనివారం హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఇళ్లు ఉన్న వారికి, మరి కొంత మంది వద్ద నాయకులు లంచాలు తీసుకుని ఎంపిక చేశారని మంత్రికి వివరించారు. ఆయన వెంట నకిరేకంటి రఘుగౌడ్, సాయి, కర్నాటి శివ తదితరులు ఉన్నారు.

పేదల సంక్షేమానికి ప్రభుత్వం కృషి



లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి

మాడ్గులపల్లి : పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. శనివారం మాడ్గులపల్లి మండలంలోని గారకుంటపాలెం, మాచినపల్లి, నారాయణపురం గ్రామాలకు చెందిన 9మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఆయన కన్నెకల్ గ్రామంలో పంపిణీ చేసి మాట్లాడారు. పేదింటి ఆడపడుచుల వివాహ సమయంలో తల్లిదండ్రులు ఆర్థికంగా ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం కల్యాణలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టి ఆర్థికంగా ఆదుకుంటుందన్నారు. కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య, పార్టీ మండల అధ్యక్షుడు గడ్డం వేణుగోపాల్‌రెడ్డి, బోడ యాదయ్య, భాస్కర్‌రెడ్డి, కొండేటి వెంకన్న, శ్రీను, జూనియర్ అసిస్టెంట్ నాగార్జున, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

నకిరేకల్: ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని తల్లిదండ్రులు ఆలోచన చేసి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని నకిరేకల్ ఎంఈఓ మేకల నాగయ్య కోరారు. తాటికల్ గ్రామంలో జెడ్పీ హైస్కూల్, ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన బడి బాట కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. హెచ్ఎంలే ప్రజ్ఞాపురం వెంకన్న, రమణారావు, ఉపాధ్యాయులు పండగ తిరుమలయ్య, మార్త రాములు, సాగర్ల సత్తయ్య, నర్రా వెంకట్‌రెడ్డి, లొట్లపల్లి కోటయ్య, నూకల జానయ్య, కానుగుల చంద్రకళ, అల్లుబెల్లి ఉమారాణి, హరికృష్ణ, పద్మ పాల్గొన్నారు.



నకిరేకల్ : తాటికల్‌లో బడి బాటలో పాల్గొన్న ఎంఈఓ నాగయ్య

చిట్యాల మండలంలో..

చిట్యాల: మండలంలోని గుండ్రాంపల్లి, పెద్దకాపర్తి జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు శనివారం జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి.లుకేందర్‌రెడ్డి, ఏ.భవాని, వెంకట్రావు, గ్రామస్తులు ఆవుల జానయ్య, నీలకంఠం నరేష్, తాటి చంద్రమౌళి పాల్గొన్నారు.

మర్రిగూడ: మండలంలోని వట్టిపల్లి గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పాల్వాయి వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఉపాధ్యాయులు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా రాంరెడ్డిపల్లి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు బడిబాట నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు లెంకలపల్లి వెంకటేశ్వరుల, రత్నకుమారి, నాగయ్య, మంజులత, బాలాజీ నాయక్, పల్లవి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఉరుమడ్లలో బొడ్రాయికి జలాభిషేకం

చిట్యాల: మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో గల శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వరస్వామి ఆలయంలో కుంభాభిషేకం వేడుకల్లో భాగంగా శనివారం మండప పూజ, వేద పారాయణం, మూలమంత్ర జప హోమం, సహస్ర కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని మహిళలు, యువతులు తమ ఇంటి నుంచి బిందెల్లో తీసుకువచ్చిన మంచినీటితో బొడ్రాయికి అభిషేకం చేశారు. వేడుకల్లో ఆలయ నిర్మాణ దాతలు కంచర్ల కృష్ణారెడ్డి, కంచర్ల భూపాల్‌రెడ్డి, ఆలయ పురోహితుడు కృష్ణ, మాజీ ఎంపీటీసీ పెద్దగోని సత్తయ్య యాదవ్, మాజీ సర్పంచ్ సుంకరి యాదగిరిగౌడ్, రావుల శ్రీనివాస్‌రెడ్డి, ఉయ్యాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు కేటీఆర్ రాక..

మహాకుంభాభిషేకం కార్యక్రమంలో భాగంగా ఆదివారం పార్వతీ రామలింగేశ్వర స్వామి కల్యాణోత్సవం, రేణుకా ఎల్ల మ్మకు బోనాల పండుగ నిర్వహించనున్నారు. ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరుకానున్నారని నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి తెలిపారు. భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేయాలని కోరారు.



ఉరుమడ్లలో బొడ్రాయికి నీటితో అభిషేకం చేస్తున్న మహిళలు



హోమంలో పాల్గొన్న కంచర్ల సోదరులు

ముగిసిన వాలీబాల్ శిక్షణ శిబిరం

కేతేపల్లి: క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలుగజేయడంతోపాటు శారీరక దారుడ్యానికి దోహదపడతాయని కేతేపల్లి ఎస్ఐ శివతేజ అన్నారు. జిల్లా క్రీడల శాఖ ఆధ్వర్యంలో కేతేపల్లి మండలంలోని కొప్పోలు గ్రామంలో నెల రోజులుగా నిర్వహించిన వేసవి ఉచిత వాలీబాల్ శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమంలో శనివారం ఆయన పాల్గొని మాట్లాడారు. యువత జిల్లా, రాష్ట్రస్థాయిలో వాలీబాల్ పోటీల్లో రాణించాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు క్రీడా సామగ్రి కొనుగోలు కోసం ఎస్ఐ రూ.5వేలు అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కప్పల సైదులు, ఉపాధ్యాయులు రఘువీర్, శ్రీధర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, పీఈటీ బంట రవి, సీఆర్పీ కె.మహేందర్ పాల్గొన్నారు.



శిక్షణ పొందిన క్రీడాకారులతో కేతేపల్లి ఎస్ఐ శివతేజ, ఉపాధ్యాయులు

వైభవంగా కంఠమహేశ్వరస్వామి బోనాలు



యరగండ్లపల్లిలో వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల

మర్రిగూడ: మండలంలోని ఖుదాబాక్షపల్లి గ్రామంలో శ్రీ సురమాంబ కంఠమహేశ్వర స్వామి బోనాల ఉత్సవాలను శనివారం గౌడ కులస్తులు ఘనంగా నిర్వహించారు. పోతురాజులతో ఊరేగింపు నిర్వహిస్తూ శ్రీ కంఠమహేశ్వర స్వామి ఆలయానికి చేరుకుని నైవేద్యాన్ని సమర్పించారు. కార్యక్రమంలో ఐతగోని జంగయ్యగౌడ్, మాదగోని నాగరాజు, శ్రీరాములు,భాస్కర్‌గౌడ్, మాదగోని శ్రీశైలం, అరగంటి వెంకన్న, మల్లేష్, కృష్ణగౌడ్ పాల్గొన్నారు.

యరగండ్లపల్లిలో కలశ ప్రతిష్ఠాపన

మర్రిగూడ మండలంలోని యరగండ్లపల్లి గ్రామంలో శ్రీ కంఠమహేశ్వరస్వామి వారి కలశ ప్రతి ష్ఠాపన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యేలు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, బూడిద భిక్షమయ్యగౌడ్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఆలయ పునర్నిర్మాణానికి రూ.5లక్షల అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ ఇన్‌చార్జ్ క్యామ మల్లేష్, కల్లు గీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్‌గౌడ్, బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్, మాల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దంటు జగదీశ్వర్, మాజీ ఎంపీపీ అనంతరాజుగౌడ్, మాజీ వైస్ ఎంపీపీ కట్కూరి వెంకటేష్‌గౌడ్, నాయకులు బచ్చు రామకృష్ణ, పందుల యాదయ్యగౌడ్, బాలం నరసింహ, ఊరిపక్క సరితనగేష్, మారగోని రామన్న, చెరుకు లింగంగౌడ్, లక్ష్మీనరసింహ, రామిడి వెంకటరమణరెడ్డి, ముద్దం శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.



ఖుదాబాక్షపల్లిలో బోనాలతో వెళ్తున్న భక్తులు

మోదీ నాయకత్వంలో అభివృద్ధిలో ముందంజ

చిట్యాల: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశంలో సంక్షేమంతోపాటు అభివృద్ధిలో ముందంజలో ఉందని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు అన్నారు. కేంద్రంలో బీజేపీ పదకొండేళ్ల పాలన విజయవంతంగా కొనసాగుతున్న సందర్భంగా చిట్యాలలో శనివారం మొక్కలు నాటే కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాతే అభివృద్ధి చెందుతున్న దేశాలకు దీటుగా భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందన్నారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు గుండాల నరేష్‌గౌడ్, మాస శ్రీనివాస్, చికిలంమెట్ల అశోక్, పొట్లపల్లి నర్సింహగౌడ్, జయారపు రామకృష్ణ, భానుక ఉదయ్ పాల్గొన్నారు.

గ్రామస్థాయిలో బీజేపీని బలోపేతం చేయాలి

గ్రామ స్థాయిలో బీజేపీ బలోపేతానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని బీజేపీ చిట్యాల మండల ప్రభారి గోలి ప్రభాకర్ అన్నారు. చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో శనివారం బీజేపీ మండల అధ్యక్షుడు పీకె వెంకన్న అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండల స్థాయిలో సంకల్ప సభ, శక్తి కేంద్ర స్థాయి రచ్చబండలు, సాహిత్య, యోగా శిక్షణ శిబిరాలు, గ్రామాల్లో బూత్ స్థాయిలో మొక్కలు నాటే కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో బీజేపీ మండల ప్రధానకార్యదర్శి గరిషే నరేష్, ఉపాధ్యక్షులు గుంటోజు నాగాచారి, ఆకుల వెంకన్న, నాయకులు ఉయ్యాల లింగస్వామి, వరికుప్పల నర్సింహ, సత్యనారాయణ, వెంకటేష్, మల్లేష్, గణేశ్ పాల్గొన్నారు.

బీజేపీ పటిష్టతకు కృషి చేయాలి

నకిరేకల్: బీజేపీ పటిష్టత కోసం కార్యకర్తలు కృషి చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు వీరెల్లి చంద్రశేఖర్ కోరారు. కేంద్రంలో బీజేపీ పాలన 11 ఏళ్లు పూర్తయిన సందర్భంగా నకిరేకల్‌లో బీజేపీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ పట్టణ అధ్యక్షుడు గర్రె మురళీమోహన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు మండల వెంకన్న, చినేని జానీ, మైల శ్రీనివాస్, నారగోని వెంకటేశ్వర్లు, పందాల సైదులు, బోనగిరి వెంకటేశ్వర్లు, సిద్దోజు నాగలక్ష్మీ ఉపేంద్రచారి, గాయం మహేష్‌రెడ్డి, నడికుడి సైదులు, విక్కి రామ్, వేణుమాధవ్, నడికుడి నవీన్, కారింగుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాల విడుదల

ప్రధాని నరేంద్ర మోదీ పాలన 11 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా బీజేపీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ జిల్లా కార్యదర్శి, ప్రోగ్రాం ఇన్‌చార్జ్ తాటిపాముల శివ కృష్ణ నియోజకవర్గ ఇన్‌చార్జ్ నకిరేకంటి మొగిలయ్య కోరారు. నకిరేకల్‌లోని బీజేపీ కార్యాలయంలో శనివారం 11 ఏళ్ల పథకాల ప్రచార కరపత్రాలను వారు విడుదల చేసి మాట్లాడారు. బీజేపీ మండల అధ్యక్షుడు బుడిగె సైదులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మండల వెంకన్న, నాయకులు గుడుగుంట్ల సాయన్న, ఉప్పల నాగరాజు, బండమీది శ్రీకాంత్, దొడ్డోని శంకర్, కొల్లు శివశంకర్, నెలిమల లక్ష్మయ్య, వేముల విజయ్, కాసర్ల శేఖర్‌రెడ్డి, నవీన్‌రెడ్డి వలిశెట్టి నాగరాజు, బాదిన యాదయ్య, గణేశ్ పాల్గొన్నారు.



చిట్యాల : మొక్క నాటుతున్న బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు

తిప్పర్తి : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేవైఎం రాష్ట్ర నాయకుడు పిన్నింటి నరేందర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో బీజేపీ మండల కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు వంగూరి రవి, నాయకులు వడ్డే శ్రీనివాస్‌రెడ్డి, మహేష్, నేదునూరి శ్రీనివాస్, జోగేందర్, శివశంకర్, శ్రీకాంత్, సందీప్, నాగరాజు పాల్గొన్నారు.

అనర్హులకు ఇందిరమ్మ ఇళ్లు

చండూరు: అనర్హులను ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులుగా ఎంపిక చేశారని బీజేపీ జిల్లా కార్యదర్శి బొడిగె అశోక్‌గౌడ్ ఆరోపించారు. శనివారం చండూరులోని ఓ ఫంక్షన్ హాల్‌లో జరిగిన బీజేపీ కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులు ఇష్టారీతిన అనర్హులను, అనుచరులను లబ్ధిదారులుగా ఎంపిక చేశారని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు ముదిగొండ ఆంజనేయులు, పందుల సత్యంగౌడ్, కోమటి వీరేశం, ఆంజనేయులు, శ్రీహరి, లింగస్వామి, శ్రీను, స్వామి, శంకర్, అశోక్, ఓంకారం, యాదయ్య, యాదగిరి, శేఖర్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.